# పగిలిన అద్దం!!




రచయిత్రి :

శ్రీమతి పొన్నగంటి పార్వతి


ఏమిటి? తన పరిస్థితి...ఇది నిజమా! నమ్మలేకుండా వుంది. అసలు ఇది ఎలా సంభవం? డాక్టర్ చెప్పిన మాట వింటూనే కొయ్యబారిపోయింది శాలిని.

ఎలా వచ్చిందో...ఇంటికి. ఒక్కసారిగా శరీరం కృంగిపోయినట్లయి మనశ్శాంతి కరువయిపోయింది.

కొద్దిరోజుల క్రితం జరిగిన సంఘటన గిర్రున తిరిగింది. ఆ రోజు ఉదయం హాస్పటల్‌లో ఊపిరి సలపని పనులతో సతమతమవుతుంటే ... డాక్టర్ దగ్గరనుండి పిలుపు వచ్చింది.

'నర్స్! ఈమెకు యూరిన్...మూత్ర పరీక్షలు పరీక్షలు జరిపించాలి. ఆ ఏర్పాట్లు చూడు...' అన్నారు డాక్టర్.

అలాగేనంటూ...ఆమెను తీసుకొని వెళుతుండగా ఎలా గ్రుచ్చుకొందో గాజుపెంకు గ్రుచ్చుకొని పాదానికి గాయం రక్తం చిమ్మింది. అయినా దానికి లెక్క చేయకుండా ముందామెకు పరీక్షలు జరిపించింది. ఆ సంఘటన ఆ రోజే మరిచిపోయింది.

O O O

ఈ రోజు ఆవిడకు ఎయిడ్స్ అని రిపోర్ట్ చేరింది.

ఒక్కసారిగా కంగారుగా డాక్టరుని కలుసుకుంది. 'ఆ రోజు...నాకు చిన్న గాయమై రక్తం స్రవించింది సార్... నా కేమీ పర్వాలేదు కదా...' ఆతృతగా అడిగింది.

'ముందు డ్రెస్సింగ్ చేయించుకోవడం తెలియదా! ఎందుకైనా మంచిది, నీ పరీక్షలన్నీ పూర్తయి...రిపోర్ట్ వచ్చేదాకా లీవ్ తీసుకో...' అన్నారు డాక్టర్.

అవినాష్‌కి నేనంటే చాలా ప్రేమ! ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్యని ఆ మాత్రం అర్థం చేసుకోలేడా...! తీయని అతని సాంగత్యంలో ఈ జీవితం ఇలా గడిచిపోతే బాగుండును. ఎన్నోసార్లు చెప్పాడు నర్సు ఉద్యోగం మానేయమని. అయినా, ఏదో విధంగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పెళ్ళికాకముందు నర్స్ ట్రైనింగ్‌కి వెళ్ళింది. పెళ్ళిఅయిన తరువాత అనుకోకుండా వచ్చిన ఈ అవకాశాన్ని వదులుకోలేక అవినాష్‌ని ఒప్పించి ఈ హాస్పటల్‌లో చేరింది.

కాని... [illegible] ఎందుకు నన్నిలా పరీక్షిస్తుంది? ఇది ఎంత భయంకరమయిన వ్యాధో తెలుసు. ఇంతవరకు ఎయిడ్స్ నిరోధక వాక్సిన్ అంటూ ఏదీలేదు. రోగం నయం అయ్యే

అవకాశం కాని...సరికదా కనీసం చికిత్సకూడ లేనిజబ్బు ఇది, తమకు ఎయిడ్స్ వుందన్న సంగతి తెలుసుకునేలోగా ఆ వ్యాధిని మరెందరికో సక్రమింప చేసే ప్రమాదం దీనివల్ల ఉంది...దీనికి నేను సమిధినవుతున్నానన్న మాట!

అవినాష్ యింటికి వచ్చేవరకు యిలా ఆలోచిస్తూనే వుంది.

'ఏమిటి? ఈ రోజు అమ్మగారి డ్యూటీ అయిపోయిందా!' వస్తూనే శాలినిని పలకరించాడు అవినాష్.

'ఊ...' అంది ముఖాన్ని చిరునవ్వు తెచ్చుకొని.

'నీ చేతి కాఫీ త్రాగి చాల రోజులయిందోయ్! స్ట్రాంగ్ కాఫీ పట్టుకు రా!' అన్నాడు ప్రేమగా.

'అలాగేనండీ!' అంటూ లేచి వెళ్ళింది.

ఎలా చెప్పాలి ఈ విషయం! అనుకుంటూ ఆలోచిస్తూనే కాఫీ కలిపింది.

'ఏమోయ్! అలంకార్‌లో మంచి ఇంగ్లీషు పిక్చర్ వచ్చింది. తొందరగా రెడీ అవు వెళదాం!' అన్నాడు కాఫీ త్రాగుతూ.


చెప్పాలన్న మాట గొంతులోనే ఆగిపోయింది.

సరే. రాత్రికి చెప్పవచ్చులే...ఈ ఆనందాన్ని వదులుకోవాలనిపించడం లేదు. తన బాధ ఒకరితో పంచుకుంటేనే గాని మనస్సు తేలిక పడదు. బాబుని ఆయాకి అప్పజెప్పి పిక్చర్‌కి బయలుదేరింది శాలిని.

సరదాగా ఎంజాయ్ చేస్తూ, చిలిపిగా అవినాష్ మాట్లాడుతున్నా సంతోషంగా వుండలేక పోతుంది.

'ఏమిటి శాలినీ అలా ఉన్నావు? ఒంట్లో బాగుండలేదా!' అన్నాడు.

"కథాంజలి" దీపావళి సంచికకు మా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు !



'అబ్బే!' అంటూ మాట దాటేసింది. జ్వరమా, తల నొప్పనా...! ఏమని చెబుతుంది.

సినీమానుండి వచ్చేటప్పటికి ఆయా మాగురించి ఎదురు చూస్తుంది.

'బాబు నిద్ర పోయాడమ్మా! నేను ఇంటికి వెళతాను' అంటూ వెళ్ళిపోయింది ఆయా.

భోజనాలయ్యాయి. మేగజైన్ తిరగేస్తున్న అవినాష్ దగ్గరకి వెళ్ళింది. శాలినిని చూస్తూనే ... కౌగిలిలో బంధించాడు.

'ఇవాళ హుషారుగా లేదా—ఏమిటి? అలా మూడీగా ఉన్నావు?' అని అడిగేటప్పటికి అతనినుండి తప్పుకుంది.

'ఏమండీ!' అంటూ ఆ రోజు హాస్పటల్‌లో జరిగిన సంఘటన ఉదయం డాక్టర్ చెప్పిన విషయం చెప్పి, భోరున అతని ఒడిలో రోధించింది.

అంతే! అతని మొహంలో ఎన్ని భావాలో...క్షణంలో ఎంత మార్పు? ఆమెకు సమాధానంకూడ చెప్పకుండా ప్రక్క గదిలోకి మారిపోయింది అతని పడక.

ఇకనుంచి మొదలన్న మాట – నా జీవితం చిన్నాబిన్న మవడం...వీడినికూడ నాకు దూరం చేయకు భగవాన్! బాబు తల ప్రేమగా నిమిరి కన్నీళ్ళు తుడుచుకుంది.

వదిరోజులు తిరక్కుండానే చెప్పాడు తనకు ట్రాన్స్ఫర్ అయ్యిందని. సంవత్సరంకూడ అవకుండానే ట్రాన్స్ఫరా! కావాలనే తనకు దూరంగా వెళ్లాలని కాబోలు. ఇంకా నాకు నిర్ధారణ కాకుండానే నా నుండి తిరిగి పోతున్నాడన్న మాట! దుఃఖాన్ని దిగమ్రింగుకుంటూ.—

'మళ్ళీ ఎప్పుడు వస్తారు?' అంది.

'ఏమో చెప్పలేను. తరువాత ఉత్తరం రాస్తాసులే!' అన్నాడు నిర్లక్ష్యంగా.

వెళ్ళిపోతున్న అవినాష్‌ని చూస్తూ—ఇదేనా బంధం! అనుకుంది మనస్సులో. శాలిని బయటకు వెళ్ళడం మాని వేసింది. స్నేహితులు, చుట్టూ ఇంటికి రావడం మానేశారు. ఎయిడ్స్...అంటే ఎవరికి భయముండదు?

భర్త, బంధువులు, స్నేహితులు అందరూ తనను వదిలినా ఆయా మాత్రం తనను వదిలిపెట్టలేక పోయింది.

'నా బిడ్డలాంటి దానివమ్మా! నేనేమయినా పర్వాలేదు. నీవు దిగులుపడకు తల్లీ! భగవంతుడు నీకు మేలు చేస్తాడమ్మా!' అంటూ ఊరడించింది.

బాబుకు సాధ్యమయినంత దూరంగా వుంటూ, వాడి

"కథాంజలి" దీపావళి సంచికకు మా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు !




SRI LAKSHMI INDUSTRIES
56, DEVANGA HIGH SCHOOL ROAD
(NEAR ARCHANA THEATRE)
COIMBATORE - 641 002, PHONE : 48689

Phone : 48689

శ్రీ లక్ష్మీవారి
వెట్ గ్రైండర్స్

గత
25 సంవత్సరాలనుంచీ
ప్రసిద్ధి చెందినది.

ఆలనా పాలనా ఆయాకు అప్పగించి, గుండెలవిసేలా రోదిస్తుంది.

క్షణాల్లోనే మనుషుల మనస్తత్వాలు మారిపోతాయనీ ఫలితంగా జీవితాలు ఊహించని మలుపులు తిరుగుతాయనీ ఎవరయినా చెప్తే ఒకప్పుడు నవ్వేసేదాన్ని! అలా జరగటం అసాధ్యం, అని తోటి నర్సులతో వాదించే దాన్ని. కాని యిప్పుడు జీవితం ఎన్నో ఒడిదుడుకుల్ని సహించాక, తన జీవితమే పెద్ద నిదర్శనంగా కనిపిస్తుంటే—విధి ఇంత దారుణంగా వుంటుందా అనిపిస్తుంది.

O O O

రోజులు భారంగా దొర్లిపోతున్నాయి.

డాక్టర్‌గారి దగ్గరనుండి రమ్మని పిలుపు వచ్చింది. ఏమి వినవలసి వస్తుందో, ఏం చెబుతారో—నా జీవితం అంతా ఆ రిపోర్టు బట్టే వుంది. నిజంగా నాకు ఎయిడ్స్ అయితే—

'సారీ శాలినీ! నీకు ఎయిడ్స్ సంక్రమించలేదు. నీ ఆరోగ్యం నిక్షేపంగా వుంది. రేపటినుండి డ్యూటీలో జాయిన్ అవ్వచ్చు' అన్నారు డాక్టరు.

మనసు గాలిలో తేలి పోతున్నట్టయింది. ఇది కలా! నిజమా! ఎంత మానసిక వేదన అనుభవించింది. నా జీవితమే అంధకారమయి పోయిందనుకున్నాను. కాని భగవంతుడు నన్ను కనికరించాడు.

ఇంటికి వస్తూనే అమ్మా!' అంటూ ఆయాను హత్తుకు పోయింది. బాబును ఎత్తుకొని తనివితీరా ముద్దులు కురిపించింది.

బంధువులు, స్నేహితులు ఏమీ ఎరగనట్టు తిరిగి ఇంటికి రాకపోకలు మొదలుపెట్టారు. వాళ్ళని చూస్తూ వుంటే—మనుష్యుల్లో ఇంత సంకుచిత మనస్తత్వం గలవారుకూడ వుంటారా అనిపిస్తుంది. వారితో మునుపటిలా సన్నిహితంగా వుండలేక పోతుంది.

ఎలా తెలిసిందో — అవినాష్‌కూడ సడన్‌గా ఊడి పడ్డాడు.

'హల్లో-డియర్! ఎక్కడ ఖాళీ లేదంటే నమ్ము. నీకు లెటర్ వ్రాద్దామనుకున్నా. కానీ అసలు తీరుబడి ఏదీ?' ప్రేమగా భార్య చెంతన కూర్చుంటూ అన్నాడు.

భర్త—భార్యకు చేదోడు వాదోడుగా కష్ట సుఖాల్లో ఒకరి కొకరు తోడు నీడగా వుండవలసిన వారు, మూడు ముళ్ళతో యవ్వనంలో ముడిపడ్డ సంబంధం ఒకరి కోసం ఒకరు తపించడం. అనుభూతులు, అనుభవాలు పంచుకోవడానికేనా—! ఇలాంటి కష్టాలకి, ఆటుపోట్లకి భయపడి పారిపోతే కుటుంబ వ్యవస్థ ఇంక ఎలా నిలబడగలుగుతుంది—?

నాకు ఎయిడ్స్ అని నిర్థారణ కాకుండానే ముఖం చాటు చేశాడు. అదే నిజమైతే నా ముఖం చూడ్డానికయినా వచ్చేవాడా?—ఇప్పుడు తనకేమి లేదని తెలిసేటప్పటికి భార్యా బిడ్డలు గుర్తుకు వచ్చారన్న మాట! అదే తన భర్తకు ఏదైనా సంభవిస్తే—అతన్ని వదిలి తను వుండగలిగేదా!

ఇంక తనకు కావలసింది తన బిడ్డ క్షేమం. వాడిని మహోన్నతమైన వ్యక్తిగా తీర్చి దిద్దాలి! అక్కరకు రాని ఈ చుట్టాలు, స్నేహితులు, భర్త, చేయి ఆసరా కావలిసినప్పుడు దూరంగా పోయారు. కొందరి జీవితాలు ఇలా అర్థాంతరంగానే మలుపు తిరుగుతుంటాయేమో!

భారంగా నిట్టూర్చింది శాలిని. *


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1988

విడి ప్రతి: వెల: 80 పైసలు

సంవత్సర చందా: రూ. 18-00

(రెండు ప్రత్యేక సంచికలతోసహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్‌బాదమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

కథాంజలి

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు—600 079.